బోనాలు, బతుకమ్మలతో ఊరేగింపు

మూసాపేట, జూన్ 19 : మండలంలోని పొల్కంపల్లిలో హరిత దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మహిళలు బోనాలు, బతుకమ్మలతో ఊరేగింపు నిర్వహించారు. మండలకేంద్రంతోపాటు, ఆయా గ్రామాల్లో హరితోత్సవంలో భాగంగా ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, ఎంపీపీ కళావతీ కొండయ్య, ఎంపీడీవో స్వరూప, తాసీల్దార్ మంజుల, ఎస్సై విజయ్‌భాస్కర్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు, అధికారులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

హరితహారంపై వ్యాసరచన పోటీలు

రాజాపూర్, జూన్ 19 : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని తిర్మలాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హరితహారం కార్యక్రమంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సుందర్‌పాల్ మాట్లాడుతూ వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బసయ్య, కన్నయ్య, హన్మంతు, మురళికృష్ణ, బస్వరాజ్, మంజుభార్గవి, మణి పాల్గొన్నారు.

గిరిజన వసతి గృహంలో అడ్మిషన్లు స్వీకరణ

మహబూబ్‌నగర్, జూన్ 19 : జిల్లా కేంద్రంలోని వనగుట్ట వద్ద గల గిరిజన వసతి గృహంలో 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు గిరిజన వసతి గృహంలో అడ్మిషన్లు స్వీకరిస్తున్నట్లు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ బాలస్వామి సోమవారం ప్రకటనలో తెలిపారు. వసతిగృహంలో ప్రవేశం పొంది చదువుతున్న విద్యార్థులకు నోట్‌బుక్స్, పుస్తకాలు, కేసీఆర్ కిట్‌తోపాటు దుప్పట్లు, సదుపాయాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వసతి గృహంలో ప్రవేశం కావాలనుకునే విద్యార్థులు 9441713911 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ముమ్మరంగా ఇంటింటి ఓటరు సర్వే

దేవరకద్ర, జూన్ 19 : మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ తిరిగి నూతన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తాసీల్దార్ జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఎల్‌వోలు ఇంటికి వచ్చినప్పుడు ఓటరు లిస్టులో ఏమైనా తప్పులుంటే బీఎల్‌వోలకు తెలపాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు నూతన ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

హన్వాడ, జూన్ 19 : గర్భిణుల్లో రక్తహీనతను అరికట్టడానికే కేసీఆర్ న్యూట్రిషన్లు కిట్లను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా ప్రోగ్రాం అధికారి శ్వేత అన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి ప్రగతి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మూసాపేట, జూన్ 19 : అడ్డాకుల మండలంలోని కాటవరంతండాలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను డిప్యూటీ తాసీల్దార్ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు సీజ్ చేసి ఎస్సై మాధవరెడ్డి కేసునమోదు చేసినట్లు తెలిపారు. సోమవారం ఇందుకు సంబంధించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పేదల ఆరోగ్యానికి సర్కారు భరోసా

- ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, జూన్ 19 : ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యసేవలు అందించడంతోపాటు ప్రైవేటు దవాఖానల్లో చికిత్స పొందుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సాయాన్ని అందిస్తూ పేదల ఆరోగ్యానికి తెలంగాణ సర్కారు భరోసానిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఎమ్మెల్యే మొదటగా జడ్చర్లలోని వందపడకల దవాఖానను సందర్శించి, దవాఖాన ఆవరణలో మొక్కలు నాటి నీళ్లుపోశారు. అనంతరం దవాఖానలోని ఐసీయూ, డయాలసిస్, మాతా శిశు సంరక్షణ విభాగం, చిన్నపిల్లల వార్డు, ఎమర్జెన్సీ వార్డులను పరిశీలించారు. దవాఖానలో చికిత్స పొందుతున్న పలువురు రోగులను పలకరించి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా పలువురు రోగులకు వైద్యపరీక్షలు చేశారు. దవాఖానలో అన్ని రకాల పరికరాలను అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించారు. 24 గంటలు అందుబాటులో ఉండి

రోగికి వైద్య పరీక్షలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

రోగులకు వైద్యసేవలు అందించాలని ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా దవాఖానకు వచ్చిన గర్భిణులు, బాలింతలకు న్యూట్రిషయన్‌కిట్లు, కేసీఆర్ కిట్లను అందజేశారు. అనంతరం జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 25 మంది బాధితులకు మంజూరైన రూ.12.40 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో పేదల ఆరోగ్యానికి తెలంగాణ సర్కారు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, బాదేపల్లి సింగిల్‌విండో చైర్మన్ సుదర్శన్‌గౌడ్, దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సోమశేఖర్, కౌన్సిలర్లు, ముడా డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వైద్యులు, సిబ్బంది, పాల్గొన్నారు.

మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలి

- మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్

మొక్కను నాటుతున్న ఇంతియాజ్ ఇసాక్

మహబూబ్‌నగర్‌టౌన్, జూన్ 19 : మొక్కలు నాటి ప్రకృతిని కాపాడుకుందామని, తెలంగాణ హరితహారం దేశానికి ఆదర్శమని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఆల్ మదీనా కళాశాలలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమం ప్రతి ఏడాది నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు మొక్కలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. సీఎం కేసీఆర్ మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో సజ్జాద్, ముజఫర్ అలీ, గఫార్, అహ్మద్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

జడ్చర్లటౌన్, జూన్ 19 : మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులోని దేవి టాకీస్ రోడ్డులో రూ.6లక్షల మున్సిపల్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీశ్, పుష్పలత, నాయకులు మంచన పాండయ్య, రామకృష్ణరెడ్డి, శివకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాపై సమీక్ష

జడ్చర్లటౌన్, జూన్ 19 : మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికీ మిషన్‌భగీరథ నీటిని సరఫరా చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమూద్‌షేక్ అన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం వాటర్‌మెన్‌లతో మున్సిపల్ కమిషనర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల వారీగా నీటి సరఫరా గురించి వాటర్‌మెన్‌లను అడిగి తెలుసుకున్నారు. పైపుల లీకేజీలు, ఇతరత్రా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో మిషన్ భగీరథ ఏఈలు, సిబ్బంది, వాటర్‌మెన్లు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

హన్వాడ, జూన్ 19 : హన్వాడ మండలంలోని పల్లెమోనికాలనీ వద్ద ఇటీవల జరిగిన ఆటో, కారు ప్రమాదంలో వేపూర్ గ్రామానికి చెందిన బాలు కాలువిరిగింది. బాలు కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో పూర్తి స్థాయిలో చికిత్స తీసుకోవడానికి గ్రామ ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి రూ.38వేలను కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో యువకులు ఉన్నారు.

శరవేగంగా డబుల్‌బెడ్రూం ఇండ్ల నిర్మాణం

భూత్పూర్, జూన్ 19 : మండలంలోని మద్దిగట్లలో డబుల్‌బెడ్రూం ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామంలో పేదల కలను సాకారం చేసేందుకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సహకారంతో 80 డబుల్‌బెడ్రూం ఇండ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రియాంకరెడ్డి, రాంరెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

నేడు తెలంగాణ విద్యాదినోత్సవం

జడ్చర్ల, జూన్ 19 : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో జడ్చర్ల నియోజకవర్గంలో తెలంగాణ విద్యాదినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఎంఈవో మంజులాదేవి సోమవారం తెలిపారు. జడ్చర్లలోని చంద్రాగార్డెన్స్‌లో విద్యాదినోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరుకానున్నట్లు ఆమె తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Malleboinpally Villageకి చెందిన Smt. Jarpula Sali W/o Jarpula Laxman, aged 60 years, Occ: Agriculture, R/o H.No.5-12, Kotha thanda, Malleboinpally Village, Jadcherla Mandal, Wanaparthy Dist. నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

ఆస్తి వివరాలు: House open plot No.126 an extent of 150 Sq.yards block No.5 in Sy.No.309, situated within the limits of Jadcherla Municipality, Mahabubnagar Dist.

హద్దులు : East : Plot No.127, **West:** Plot No.125, **North:** Plot No.99, **South:** 30 Ft Road.

K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Chinnadarpally Villageకి చెందిన Smt. K. Anitha W/o K. T. Srinivas, aged 30 years, Occ: House hold, R/o H.No.4-16, Chinnadarpally Village, Hanwada Mandal, Mahabubnagar Dist. నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

ఆస్తి వివరాలు: Residential open plot an extent of 240 Sq. yards, in Sy.No.5/A/1 situated within the limits of chinnadarpally Village, Hanwada Mandal, Mahabubnagar Dist.

హద్దులు : East : 14 ft. Road, **West:** House of Janimiya, **North:** House of K. Venkataiah & K. Raju, **South:** House of K. Venkatramulu

K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Kothapet Village కి చెందిన Smt. P.laxmi W/o P. Meganath, aged 47 years, Occ: House wife, R/o H.No.5-21/1, Venkatammakunta thanda, Kothapet Village, Hanwada Mandal, Mahabubnagar Dist. నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

ఆస్తి వివరాలు: Residential house plot No.2 an extgent of 200 Sq.yards, in Sy.No.319, 320, situated within the limits of Boyapally, Mahabubnagar

హద్దులు : East : Plot No.29, **West:** Road, **North:** Plot No.3, **South:** Plot No.1

K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

ప్రకటన

తేది:19-06-2023

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ అయిన ఎస్.జి.ఐ. మర్లు బ్రాంచ్, మహబూబ్ నగర్ తరపున చేయు ప్రకటన ఏమనగా, శ్రీ డా॥ డి.ప్రణీష్ కుమార్, తండ్రి డి. శరనప్ప, వృత్తి డాక్టర్. నివాసము ఇంటి నెం. 4-338/1, మఖ్దూం గ్రా॥ & మం॥, నారాయణపేట్ జిల్లా గారు క్రింద తెలుపబడిన షెడ్యూలు దాఖలు గల ఫ్లాట్ నందు ఇంటిని తాకట్టు పెట్టి బ్యాంక్ ద్వారా లోన్ తీసుకోవడంకై నిర్ణయించుకొని క్రింది షెడ్యూలు దాఖలు గల ఆస్తికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ నెం. 3328/1996 కలదు. కాని మఖ్దూం బస్ స్టాండ్ నుండి ఇంటికి వెళ్ళు మార్గమధ్యలో వెళ్ళుచుండగా ఎక్కడనో లింక్ డాక్యుమెంట్లు పడిపోయినవని మఖ్దూం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇచ్చిన సదరు మఖ్దూం పోలీసు స్టేషన్ వారు దొరకలేదని సర్టిఫికెట్ ఇచ్చినారు. పై తెలుపబడిన బ్యాంకు వారు అబ్బీ శ్రీ డా॥ డి.ప్రణీష్ కుమార్, తండ్రి డి. శరనప్ప, వృత్తి డాక్టర్ గారికి ఇంటి తాకట్టు పై లోన్ ఇచ్చుటకు బ్యాంక్ వారు ప్రాసెసింగ్‌లో ఉన్నారు. పై తెల్చిన లింక్ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన క్రింద తెలుపబడిన అడ్వకేట్ గారి అడ్రసు తెలుపగలరని మరియు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల క్రింద తెలుపబడిన చిరునామ యందు ఈ ప్రకటన వెలువడిన (7) రోజులలోపు సంబంధిత దస్తావేజుల ద్వారా సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేనివిగా భావించి సదరు బ్యాంకు వారు ఋణం మంజూరు చేయగలరని తెలియచేయనైనది.

ఆస్తి షెడ్యూలు: ఫ్లాట్ నెం.1, మొత్తం విస్తీర్ణం 381.11 చదరపు గజాలు గల సర్వే నెం. 39/2, పాలకొండ గ్రామము, మహబూబ్‌నగర్ మం॥ & జిల్లా యందు గల క్రింద తెలుపబడిన

హద్దులలో: తూర్పు : ఫ్లాట్ నెం. 20 వీట్ రోడ్డు, **పడమర :** ఇతరుల భూమి, **ఉత్తరము:** ఫ్లాటు నెం.2, **దక్షిణము:** 30 ఫీట్స్ రోడ్

డి.సుదర్శన్ గౌడ్ B.Sc., L.L.B., అడ్వకేట్,
జి.ఎం.నెం.20-2-41, రాంనగర్, మహబూబ్‌నగర్, సెల్ నెం. 9849105079

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.217 of 2022

Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT LTD, Mahabubnagar ... **Disputant**
And
M. Venkatesh and others ... **Opponents**

To
NOTICE

1) M. Venkatesh S/o M. Gemya, age 43 years, H.No.3-78, Mangali Kunta thanda, Malleboinpally, Jadcherla, Mahabubnagar Dist. 9010677724.
2) J. Chandru S/o J. Pathya Naik, age 52 years, Lineman, AE/OP/Midjil, Jadcherla Division, T.S.S.P.D.C.L., Mahabubnagar Dist. 8143055780
3) M. Vijaya Laxmi D/o M. Gemya, age 38 years, Junior Assistant, Govt. High School, Madina Masjid, Mahabubnagar. 8639025579.
5) Ravinder Naik S/o P. Chandu Naik, age 43 years, Police constable, P.S. - Alampur, Jogulamba Gadwal Dist. 8008040111. **Opponents No.**

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **01-07-2023** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

"By the order of the Arbitrator"
Mahabubnagar

S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.212 of 2022

Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT LTD, Mahabubnagar. ... **Disputant**
And
Ramesh and others ... **Opponents**

NOTICE

To
1) Ramesh S/o V.Halya, age 39 years, Machanpally thanda, Machanpally, Mahabubnagar Dist. 9866794828.
2) P. Raghu S/o P. Narayanana, age 35 years, Police constable - 3053, P.S. Ghanpur, Wanaparthy Dist. 8367342669
3) P. Ravinder Naik S/o P.Somla Naik, age 36 years, Police constable - 2329, P.S. Kollapur, Nagarkurnool Dist. 9440655072.
4) Subash Rathod S/o Somla Nayak, age 50 years, Police constable - 1898, P.S, Narayanpet, Mahabubnagar Dist. 9441717229

Opponents No.

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **01-07-2023** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

"By the order of the Arbitrator"
Mahabubnagar

S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్లు పోయినవి

★ తేది 10-12-2022 నాడు TSRTC బస్సులో నాగర్‌కర్నూల్ నుండి కొల్లాపూర్ ప్రమాణం చేయు క్రమంలో షబానా బేగం తండ్రి అబ్దుల్‌ఖాదర్ R/o కొల్లాపూర్ గారి ఒరిజినల్ సర్టిఫికేట్లు, ప్లాట్ల డాక్యుమెంట్లు గల బ్యాగు పోయినది. కావున ఎవరికైనా దొరికితే ఈ ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు. సెల్:9949059963.

NT-MBNR

WANTED

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం 16k to 18k ఏజెంట్ కమీషన్ 3k, Ph: 9640258899, 9640468899.

NT-307988-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. **200/-**
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794